GHMC hmda Growing Global TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్ ®
THE
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 27-6-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# నలుగురిని హత్య చేసింది ఒక్కడే

- డబ్బు, బంగారు నగల కోసమే హతమర్చిన మృతురాలి అక్క అల్లుడు
- సహకరించిన భార్య, స్నేహితుడు, బంగారం వ్యాపారి అరెస్టు
- కారు, రూ.3 లక్షల నగదు, మూడు సెల్‌ఫోన్లు, కత్తి, బంగారం స్వాధీనం
- యూట్యూబ్‌లో కథనాలు చూసి హత్యలకు పథకం రచించిన అస్లాం
- వివరాలు వెల్లడించిన ఎస్పీ శరత్‌చంద్ర పవార్



నీలగిరి, జూన్ 26: నల్లగొండ పట్టణ శివారు సాగర్ రోడ్డులోని తెలంగాణ కాలనీలో సంచలం సృష్టించిన ఒకే కుటుంబానికి చెందిన నలుగురి హత్యలు వ్యక్తిగత కక్షలు, డబ్బు, బంగారు ఆభరణాల కోసమే మృతురాలి అక్క అల్లుడు ఒక్కడే చేశాడని, అతడికి సహకరించిన భార్య, బంగారం కొనుగోలుకు సహకరించిన స్నేహితుడు, బంగారం వ్యాపారిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి ఒక కారు, రూ. 3,004,000 నగదు, హత్యకు ఉపయోగించిన కత్తి (జమ్మి), మూడు సెల్ ఫోన్లు, ఐదు తులాల కరిగించిన బంగారం ముద్ద, ల్యాండ్, బ్యాంక్ పత్రాలు స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడించారు. శుక్రవారం రాత్రి జిల్లా పోలీసు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో హత్య కేసు వివరాలను ఆయన వివరించారు. ఈ నెల 22న సాయంత్రం నాలుగు గంటలకు ఒకే కుటుంబంలో నాలుగు మృతదేహాలు కుళ్లిపోయి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతులు సుల్తాన్(45), అతడి భార్య హసీనా(41), ముజమ్మిల్ (20), అఫూరా(12)లుగా గుర్తించి క్లూస్ టీం, ఫోరెన్సిక్ నిపుణులు దర్యాప్తు ప్రారంభించారు. ఇది ఆత్మహత్యా లేక ఎవరైనా హత్య చేసి పారిపోయారా అనే కోణంలో దర్యాప్తు చేయడానికి డీఎస్పీ కొలను శివరాంరెడ్డి ఆధ్వర్యంలో ముగ్గురు సీఐలు, ఏడుగురు ఎస్సైలు, సీసీఎస్ (జజూ) సిబ్బందితో ఏడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు చుట్టుపకల వారిని విచారించి, సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా కీలక సాక్ష్యాలను సేకరించారు. కేసును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని కేవలం 3 రోజుల్లోనే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితులను పట్టుకున్నారు. శుక్రవారం నమ్మదగిన

2లో

## ఏసీబీ టెక్నాలజీ అస్త్రం

- అవినీతి అధికారుల బినామీల
- గుట్టు విప్పేందుకు ఫోన్ మ్యాపింగ్
- ఫోరెన్సిక్ ల్యాబ్ ద్వారా కాల్ డేటా, వాట్సాప్ చాట్ రికవరీ

2 ల



## వ్యవసాయం చేసుకునే జీవనం కొనసాగిస్తున్న భూములను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముతున్న ప్రభుత్వం

- గత 22 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న భూ నిర్వాసితులు
- 71 రోజులుగా రావిర్యాల జెన్నాయి గూడ రైతులు --- న్యాయం కోసం రిలే నిరాహార దీక్షలు
- ప్రభుత్వం వెంటనే నష్టపరిహారాన్ని అందించాలని రైతుల వేడుకోలు
- రైతులకు న్యాయం చేయకుంటే ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధమే...!
- ఫ్యాబ్ సిటీ భూ పోరాట సమితి అధ్యక్షుడు గోదాసు నరసింహ హెచ్చరిక...

2లో

# నలుగురిని హత్యచేసింది ఒక్కడే

సమాచారం మేరకు నిందితులను నారట్‌పల్లి ఫట?లైఓవర్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. పంచుల దసమక్షంలో వారిని విచారించగా నేరం అంగీకరించారు. నిందితుడు ఒక్కడే నలుగురిని హత్య చేసిన తరువాత తన స్నేహితుడు సోహెల్ సహాయంతో బంగారు ఆభరణాలను దిల్‌షుక్‌నగర్‌లోని శ్రీ బాలాజీ జ్యువెలర్స్ యజమాని హేమంత్ కుమార్ వద్ద తాకట్టు పెట్టి రూ.5.3 లక్షలు (రూ. 4 లక్షల నగదు, రూ.1,3 లక్షలు బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ ద్వారా) తీసుకున్నాడు. నిందితుడు సయ్యద్ అస్లాం కారు డ్రైవర్‌గా పని చేస్తూ భార్య తబస్సుంతో కలిసి గండిపేటలో ఉంటున్నారు. కొంతకాలంగా జల్సాలకు అలవాటు పడి విపరీతంగా అప్పులు చేయడంతో భార్యాభర్తలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారు. ఈ క్రమంలో తబస్సుం తల్లి తహేరా బేగం సొంత చెల్లెలు హసీనా(మృతురాలు) దగ్గర ఏడాది క్రితం అస్లాం రూ.లక్ష అప్పుగా తీసుకొని వడ్డీ చెల్లిస్తున్నాడు. ఇటీవల అస్లాం భార్య గర్భవతి కావడంతో పాటు కొత్త కారు కొనుగోలు చేయడానికి మరో రూ.లక్ష అప్పు ఇవ్వాలని హసీనాను అడిగాడు. హసీనా నిరాకరించి పాత అప్పుకే వడ్డీ సరిగా కట్టడం లేదు.. నీకెందుకు ఇవ్వాలని అవమానకరంగా మాట్లాడటమే కాకుండా, ఇచ్చిన పాత బాకీ వెంటనే తిరిగి ఇవ్వాలని ఒత్తిడి చేసింది. దీనిపై అస్లాం, తబస్సుంలు హసీనా కూతురు బుష్రాను సంప్రదించారు. తన తల్లి హసీనా ఎలాంటి ఆర్థిక సహాయం చేయడం లేదని, మొత్తం సుల్తాన్ పిల్లలు ముజమ్మిల్, అఫ్రూరాలకే పెడుతోందని, ఇంట్లో చాలా డబ్బు, బంగారం ఉందని ఆమె సమాచారం ఇచ్చింది. మరోవైపు 2013లో హసీనా మొదటి భర్త సుజాత్ పెట్టిన కేసులో తబస్సుం తల్లి తహేరా బేగం జైలుకు వెళ్లడానికి హసీనానే కారణమనే పాత కక్ష కూడా ఉంది. తమకు ఆర్థిక ఇబ్బందులున్నా సహాయం చేయడం లేదనే కోపంతో ఎలాగైనా హసీనా ఇంట్లో దొంగతనం చేయాలని తబస్సుం తన భర్త అస్లాంకు సూచించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 28న అస్లాం, అతని స్నేహితుడు సోహైల్ కలిసి మధ్యాహ్నం హసీనా ఇంట్లో ఎవరూ లేనిసమయంలో తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. అకడ ఎలాంటి డబ్బు, వస్తువులు దొరకకపోవడంతో అస్లాం గోడలకు కోడిగుడ్లు పగులగొట్టి పారిపోయారు. హసీనా ఇచ్చిన అప్పు కోసం ఇబ్బందులు పెడుతోందని, మరికొంత అప్పు అడిగితే అవమానకరంగా మాట్లాడటంతో పాటు హసీనా కొత్త ఇల్లు కొనేందుకు బ్యాంకులో రూ.2,25 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిందని, ఇంట్లో 10 తులాల బంగారం, నగదు ఉన్నట్లు అస్లాం దంపతులు తెలుసుకున్నారు.

# వ్యవసాయం చేసుకునే జీవనం కోనసాగిస్తున్న భూములను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముతున్న ప్రభుత్వం



**మహేశ్వరం జులై 26 ( క్రైమ్ మిర్రర్):** ఫాబ్ సిటీలో భూములు కోల్పోయిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ...అయ్యా ముఖ్యమంత్రి రావిర్యాల జెన్నాయి గూడ రైతుల గోస పట్టించుకోరా..అని రైతులు ప్రశ్నిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి రావిర్యాల,జెన్నాయి గూడ ఫ్యాబ్ సిటీ రైతులు తమకు న్యాయం చేయాలంటూ గత 71 రోజులుగా పోరాటం చేస్తున్న కనీసం ఏ ఒక్క రాజకీయ నాయకులు పట్టించుకోకపోవడం నిజంగా దారుణమంటూ ఆ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. 22 సంవత్సరాల క్రితం వ్యవసాయం చేసుకుంటున్న రైతుల వద్ద నుండి భూమిని అప్పటి ప్రభుత్వం తీసుకొని రైతులకు భూమి స్థానం అని చెప్పి కాలయాపన చేసుకుంటూ వచ్చింది. రైతులు మాత్రం అప్పటినుండి ప్రభుత్వాలు మారినా మాకు న్యాయం చేయాలంటూ రైతులు పోరాటం చేస్తూనే ఉన్నారు. రైతులు పోరాటం ఫలించిందో ఏమో కానీ గత ప్రభుత్వం రైతులకు ఎకరాకు 150 గజాల చొప్పున ప్లాట్లు టోకెన్ జారీ చేశారు. ఆ రైతుల సంతోషం కాస్త ఆవిరై మళ్ళీ మొదటికి వచ్చింది. ప్రభుత్వం కూడా అలాగే కాలయాపన చేయడంతో రైతులు మళ్లీ రోడ్డు ఎక్కి పోరాటం మొదలుపెట్టారు. ఇప్పటి ప్రభుత్వం స్పందించి రైతులకు పట్టాలు చేసి రిజిస్ట్రేషన్ కూడా చేసి ఇస్తామని హామీ ఇచ్చి ఒక ఇద్దరికీ నలుగురికి రిజిస్ట్రేషన్ చేసి మళ్ళీ ఆపివేయడంతో రైతులు మళ్లీ పోరాటం మొదలుపెట్టారు. ఎవరో ఒకరు కేసు వేయడంతో ఆగిపోయిందని అధికారులు చెప్పారు. ఇక అప్పటినుండి దాదాపుగా 71 రోజుల నుండి రైతులు వరకు ఇస్తామన్న భూమిలోనే టెంట్ వేసుకొని అక్కడే వంటవార్పు చేసుకుని ఉంటున్నారు. ఎండకు ఎండి వాన కు తడిసి చలికి వణుకుతూ రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. ఇప్పుడు వారు ఉంటున్న భూమిని కూడా వేరే ఒక ప్రైవేట్ కంపెనీకి అప్పజెప్పింది.. అటు పోలీసులు ఇక్కడి నుండి వెళ్ళిపోవాలంటూ బెదిరింపులు మరోవైపు ప్రైవేట్ కంపెనీ యాజమాన్యం వచ్చి స్థలం ఇక్కడ కంపెనీ పెట్టుకుంటా మంటూ ఖాళీ చేయాలని వాళ్లు బెదిరింపులు ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో రైతులు బిక్కుబిక్కుమంటూ ధర్నా చేస్తున్నారు. ఇంత జరుగుతున్న ఏ ఒక్క రాజకీయ నాయకులు గాని అధికారులు కానీ పట్టించుకోవడంలేదని రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మాకు న్యాయం జరగకపోతే మేము ఇక్కడే ఆత్మహత్య చేసుకుంటాము కానీ ఇక్కడి నుండి కథనం అంటూ రైతులు ముక్తకంఠంతో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా ఆవేదనను తెలుసుకొని న్యాయం చేయాలని రావిరాల రైతులు ప్రభుత్వాన్ని అధికారులను కోరుతున్నారు.

# ఏసీబీ టెక్నాలజీ అస్త్రం

లంచాలు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడటమే కాకుండా, తెరవెనుక వందల కోట్లు కూడబెడుతూ అవినీతి సామ్రాజ్యాలను నిర్మిస్తున్న అవినీతి అధికారులపై ఏసీబీ ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా అవినీతి అధికారుల గుట్టు విప్పేందుకు ఏసీబీ సరికొత్త టెక్నాలజీని ఉపయోగిస్తున్నది. ఫోన్ మ్యాపింగ్‌తో అవినీతికి పాల్పడిన అధికారుల బినామీలు ఎవరు, ఎక్కడ ఆస్తులు కూడ బెట్టారనే విషయాలను వెలుగులోకి తేవడంపై దృష్టి పెట్టారు. అవినీతి అధికారుల ఆటకట్టించేందుకు ఏసీబీ సరికొత్త టెక్నాలజీని వినియోగించేందుకు సిద్ధ మైంది. ఇటీవల ఏసీబీ వలలో చిక్కిన అవినీతి తిమంగలాల ఇళ్లలో బయటపడుతున్న వందల కోట్ల ఆదాయానికి మించిన ఆస్తుల చిట్టాలు చూసి విస్మయం చెందుతున్న అధికారులు, ఆ అక్రమ సామ్రాజ్యాల మూలాలను వెలికి తీసేందుకు అత్యాధునిక సాంకేతికతను వినియోగించుకుంటున్నారు. లంచాల కోసం వాడుతున్న కోడ్ వర్డ్స్ నుంచి బినామీలతో చీకటి లావాదేవీల వరకు ప్రతి అంశాన్ని వెలికితీసే దిశగా చర్యలు చేపట్టారు. అయితే అధికార హోదాను అడ్డుపెట్టుకొని కోట్లకు పడగలెత్తిన లంచావతరాలు.. దర్యాప్తు సంస్థల కండ్లు గప్పేందుకు కొత్తదారులు వెతుకుతున్నారు. వారు ఫోన్లలో మాట్లాడే సమయంలో లంచానికి వివిధ రకాల కోడ్ వర్డ్స్ వాడుతున్నట్లు ఏసీబీ గుర్తించింది. బినామీలుగా అనుమానిస్తున్న వారి తో వాట్సాప్ కాల్స్ సంభాషణలు, ప్రత్యేక నంబర్లను ఉపయోగిస్తూ మాట్లాడటం వంటి ఆధారాలను ఏసీబీ సేకరించింది.

**కొత్త వారే బినామీలు...!**

ఇటీవల ఏసీబీ దాడుల్లో పట్టుబడిన పలువురు బడా అవినీతి అధికారుల అవినీతి చిట్టా రూ.500 కోట్లకుపైగానే ఉంటుందని అంచనా. ఇంత భారీ స్థాయిలో ఆస్తులను కూడా బెట్టడం వెనుక ఉన్న నెట్‌వర్క్ అంతా వీరి ఫోన్లలోనే దాగి ఉందని ఏసీబీ బలంగా నమ్ముతోంది. గతంలో అవినీతి సొమ్మును బంధువులు, స్నేహితుల సర్కిళ్లలోనే కూడబెట్టేవారు. కానీ ఏసీబీ విచారణలో సులువుగా దొరికిపోతుండటంతో, అవినీతి డబ్బును తమ సొంత పరిధిలో కాకుండా కొత్త సర్కిల్‌లోకి డంప్ చేస్తున్నారని ఏసీబీ అనుమానిస్తోంది. ఇందులో భాగంగా కొత్తవారు, అనామకులను బినామీలుగా ఎంచుకొని వారి దగ్గర అవినీతి సొమ్మును దాచిపెడుతున్నారనే కోణంలో ఏసీబీ ఆరా తీస్తోంది. ఇటీవల ఏసీబీ దాడుల్లో బయటపడిన బీనామీల పేర్లు, వారి ఫోన్ నంబర్లను ఏసీబీ విశ్లేషిస్తోంది. అవినీతి అధికారులకు, బినామీలకు మధ్య జరిగిన ఫోన్ సంభాషణలపై ఏసీబీ ఫోకస్ పెట్టింది. ఫోన్ కాల్ విశ్లేషణ ద్వారా పట్టుబడిన అధికారి సదరు బినామీలతో ఎన్నిసార్లు మాట్లాడారు, వారితో చేసిన వాట్సాప్ చాటింగ్, భారీ నగదు బదిలీలు జరిగిన తేదీలలో వీరి మొబైల్ సిగ్నల్స్ ఎక్కడెక్కడున్నాయి అన్న కోణంలో కాల్ డేటా రికార్డులను ఏసీబీ మ్యాపింగ్ చేస్తోంది. రెవెన్యూ మున్సిపల్, పోలీస్, ఎక్సైజ్ తదితర శాఖలలో పనిచేసి పట్టుబడిన ప్రతి అధికారి కేసులోనూ ఇదే తరహా దర్యాప్తు కొనసాగుతుంది. ఏసీబీ తీసుకుంటున్న ఈ సాంకేతిక దూకుడు చర్యలతో అవినీతి అధికారులలో వణు కు పుడుతోంది. ఆధారాలను డిలీట్ చేశాం కదా అని ధీమాగా ఉన్న అక్రమార్కులకు.. ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్టులు కంటిమీద కనుకులేకుండా చేస్తున్నాయి. పక్కా ఆధారాలతో ఏసీబీ విసురుతున్న టెక్ వలకు రానున్న రోజుల్లో మరిన్ని అవినీతి తిమింగలాలు చిక్కడం ఖాయంగా కనిపిస్తోంది.

# మంచిర్యాలలో పల్స్ పోలియో పోస్టర్లు విడుదల: 28న పోలియో చుక్కల పంపిణీ

**జిల్లాలో 76,397 మంది పిల్లలే లక్ష్యం**

**459 కేంద్రాలు, 1,836 మంది సిబ్బందితో ఏర్పాట్లు**

**డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ వెల్లడి**

**మంచిర్యాల, జూన్ 26( క్రైమ్ మిర్రర్):** జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో పల్స్ పోలియోకు సంబంధించిన పోస్టర్లు, బ్యానర్లు, కరపత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ జిల్లా వ్యాప్తంగా 459 పల్స్ పోలియో కేంద్రాల ద్వారా ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 76,397 మంది చిన్నారులను గుర్తించి, వారికి వ్యాక్సినేషన్ అందించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

**మూడు రోజుల పాటు పంపిణీ..**

జూన్ 28న పల్స్ పోలియో కేంద్రాలలో చుక్కల మందు వేస్తారని.. ఆ రోజు రాలేకపోయిన వారి కోసం జూన్ 29, 30 తేదీల్లో వైద్య సిబ్బంది నేరుగా ఇంటింటికీ తిరిగి ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు అందిస్తారని డీఎంహెచ్ఓ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం కోసం 1,836 మంది వైద్య సిబ్బందిని నియమించామన్నారు. జిల్లాలోని అన్ని బస్టాండ్లు, రైల్వే స్టేషన్లతో పాటు రద్దీ ప్రాంతాల్లో మొబైల్ వైద్య బృందాల ద్వారా చుక్కల మందు అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు.



**సమయపాలన పాటించాలి..**

వైద్యులు, సిబ్బంది అందరూ ఆయా కేంద్రాలలో స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో సమయపాలన పాటిస్తూ వ్యాక్సినేషన్ ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశించారు. తల్లిదండ్రులు, ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వ్యాక్సిన్లు, పోస్టర్లు, బ్యానర్లు, రిపోర్టింగ్ ఫార్మాట్లను పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్, జిల్లా మాస్ మీడియా అధికారులు బుక్క వెంకటేశ్వర్లు, రషీద్, సీహెచ్ఓలు కాకిరాల వెంకటేశ్వర్లు, నాందేవ్, పుట్ట సత్తయ్య, శ్రీనివాస్, డీపీహెచ్ఎన్ ఆర్.ఎస్. పద్మ, జిల్లా ఫార్మసిస్ట్ శ్రీనివాస్ మరియు వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# బి ఆర్ ఎస్, బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద రెడ్డి పుట్టినరోజు సందర్భంగా

**కృష్ణ గోపాల్ సేవాసమితి ఆధ్వర్యంలో అనాథ విద్యార్థులకు అల్పాహారం వితరణ**



**ఎల్బీనగర్ జూన్ 26, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** భారత రాష్ట్ర సమితి బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద రెడ్డి జన్మదిన వేడుకలను అనాథ విద్యార్థుల ఆశ్రమంలో కేక్ కట్ చేసి అల్పాహార వితరణ నిర్వహించిన కృష్ణ గోపాల్ సేవాసమితి సభ్యులు. ఈ సందర్భంగా కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ కటికరెడ్డి అరవింద్ రెడ్డికి సేవా సమితి సభ్యుల తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. భగవంతుడు అరవింద్ రెడ్డికి ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో పాటు, ముమ్ముందు ఆయన మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

# చౌటుప్పల్ మండలంలో నేటితో వరి ధాన్యం కొనుగోలు పూర్తి

**-వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి**

**చౌటుప్పల్,జూన్ 26, క్రైమ్ మిర్రర్:** శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక దృష్టితో మండలంలో దాదాపు అన్ని ధాన్యం కేంద్రాలలో కొనుగోలు పూర్తి అయ్యాయని లోడింగ్ చేస్తున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి శుక్రవారం తెలిపారు. మిగిలిన అంకిరెడ్డి గూడెం రేపటితో ముగుస్తుందని దీనితో సంపూర్ణంగా అన్ని సెంటర్లు పూర్తి కావడం జరుగుతుందని ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. శుక్రవారం అంకిరెడ్డి గూడెం లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సారి ఎపుడూ లేని విధంగా ధాన్యం వచ్చిందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అధికారులను, నాయకులను అపమత్రం చేసి ధాన్యం కొనుగోలుకు అవసరమైన ఏ.ఎం.సీ లో అంకిరెడ్డి గూడెం , మల్కాపురం, ధర్మోజీ గూడెం లో



గోదాంలు తీసుకోవాల్సి వచ్చిందని,సహకరించిన ఎమ్మెల్యేకి, క్షేత్రస్థాయిలో సహకరించి రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసిన, మునుగోడు కాంగ్రెస్ పార్టీ నాయకులు పబ్బు రాజు గౌడ్ కి ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వివిధ శాఖల అధికారులకు, వివిధ హోదాలో ఉన్న నాయకులకు, సహకరించిన రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వర్షాకాలంలో పిల్లల్లో దోమ కాట్ల అలర్జీపై అప్రమత్తంగా ఉండాలి: డా. సాయి సింధు



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి** వర్షాకాలంలో దోమల సంఖ్య పెరగడంతో పిల్లల్లో పాప్యులర్ ఉర్టికేరియా అనే చర్మ అలర్జీ సమస్య అధికంగా కనిపిస్తోందని శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామంతాపురం గేటు వద్ద ఉన్న సాన్స్ స్కిన్ హాస్పిటల్ చర్మవ్యాధి నిపుణురాలు డా. సాయి సింధు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దోమలు లేదా ఇతర కీటకాల కాట్లకు పిల్లల శరీరం అతిగా స్పందించడం వల్ల చేతులు, కాళ్లు, ముఖం వంటి భాగాల్లో చిన్న ఎర్రటి దద్దుర్లు, తీవ్రమైన దురద, కొన్నిసార్లు నీటితో కూడిన పొక్కులు కూడా ఏర్పడతాయని వివరించారు. పిల్లలు ఎక్కువగా గోకడం వల్ల చర్మానికి ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు. తల్లిదండ్రులు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడంతో పాటు, పిల్లలకు పూర్తి చేతుల దుస్తులు వేయించాలని, దోమతెరలు మరియు పిల్లలకు సురక్షితమైన మస్కిటో రిపెలెంట్లను ఉపయోగించాలని సూచించారు. దోమల నియంత్రణ, పరిశుభ్రత పాటించడం ద్వారానే పాప్యులర్ ఉర్టికేరియాను సమర్థవంతంగా నివారించవచ్చని డా. సాయి సింధు తెలిపారు. లక్షణాలు తీవ్రంగా ఉంటే ఆలస్యం చేయకుండా చర్మవ్యాధి నిపుణుడిని సంప్రదించాలని, అపాయింట్‌మెంట్ కోసం 8337000777 నంబర్‌ను సంప్రదించాలని ఆమె కోరారు.

# స్త్రీ--పురుష సమానత్వానికి విద్యే మార్గం: గోపులారం సర్పంచ్ రవీందర్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** గోపులారం: ఆడబిడ్డ అయినా,6 మగబిడ్డ అయినా తల్లిదండ్రులకు ఇద్దరూ రెండు కళ్లలాంటి వారేనని, వారి మధ్య ఎలాంటి వివక్ష చూపకూడదని గోపులారం గ్రామ సర్పంచ్ రవీందర్ రెడ్డి అన్నారు. గోపులారంలో కిషోర్ బాలికల యువజన సంఘం ఆధ్వర్యంలో "స్త్రీ--పురుష సమానత్వం" అంశంపై నిర్వహించిన అవగాహన ర్యాలీ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నరసన్న జయంత్, పాపగారి ఆశీర్వాదం, ఎంవీఎఫ్ కార్యకర్త నాగమణితో కలిసి కిషోర్ బాలికలను ఉద్దేశించి ప్రసంగించారు. సమాజంలో ఉన్న స్త్రీ--పురుష అసమానతలను తొలగించాలంటే విద్యే ప్రధాన మార్గమని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళా సాధికారతకు గ్రామపంచాయతీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు బ్యాగరి నరసింహులు, తొండ గొట్టయ్య, అంగన్‌వాడీ కార్యకర్త దోసాడ తులసి, కిషోర్ బాలికల సంఘం అధ్యక్షురాలు నిహారిక, సభ్యులు అనూష, సోని, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మకూరు(ఎం)మండలానికి ఒక కోటి 20 లక్షల సిసి రోడ్లు మంజూరు

**ఆత్మకూరు(ఎం),జూన్26/క్రైమ్ మిర్రర్::** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలానికి ఒక కోటి 20 లక్షల రూపాయల సిసి రోడ్లు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని బీర్ల ఫౌండేషన్ మండల చైర్మన్ బత్తిని ఉప్పలయ్య గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆత్మకూరు(ఎం)మండలాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్లే విధంగా ప్రజా నాయకుడు బీర్ల ఐలయ్య ప్రత్యేక శ్రద్ధతో ఆత్మకూరు(ఎం) మండలం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నందుకు వారికి మండల ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని తెలిపారు.

## సోదరభావం, ఐక్యతను పెంపొందించే పండుగలు సమాజానికి స్ఫూర్తి: ఆదర్శ్ రెడ్డి

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 26:** పటాన్‌చెరు నియోజకవర్గంలోని రామచంద్రాపురంలో నిర్వహించిన పవిత్ర మొహరం పండుగ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు మొహరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొహరం పండుగ త్యాగం, ధర్మం, న్యాయం, మానవతా విలువలకు ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో సోదరభావం, ఐక్యత, పరస్పర గౌరవాన్ని పెంపొందించే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు పరస్పర సహకారం, సామరస్యంతో పండుగలను జరుపుకోవడం తెలంగాణ సంస్కృతికి నిదర్శనమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తోంట అంజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పరమేశ్ యాదవ్, స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చలో కొడంగల్ కృతజ్ఞత ర్యాలీ ని జయప్రదం చేయండి

**వలిగొండ,జూన్ 26(క్రైమ్ మిర్రర్):** వలిగొండ మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు తెలంగాణ ఉద్యమకారుల బంధువుగా మారి తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కొరకు కేశవరావు కమిటీ ఏర్పాటు చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతగా కొడంగల్ నియోజకవర్గం చేవెళ్ల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి ఆదివారం 28 తారీఖున ఉదయం 11 గంటలకు 100 కారులతో కృతజ్ఞత భారీ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ భారీ ర్యాలీలో ఉమ్మడి నల్లగొండ జిల్లా తెలంగాణ ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు బత్తిని రవి,బత్తిని సహదేవ్ గౌడ్, కొండూరు




సత్తయ్య, మల్లం వెంకటేశం, బొడిగే సుదర్శన్, కొండూరు శ్రీరాములు, దండ మల్లికార్జున్ , పారుపల్లి నరసింహ,ఎదురుగట్ల పెద్ద యాదగిరి, చిన్న యాదగిరి,పల్లెర్ల రామచంద్రు, ఎదురుగట్ల సందయ్య, ఎదురుగట్ల లక్ష్మయ్య, తెలంగాణ ఉద్యమకారుల మహిళ అధ్యక్షురాలు ఐటిపాముల పుష్ప తదితరులు పాల్గొన్నారు

# సర్ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పగడ్బందీగా పని చేయాలి...

### కాంగ్రెస్ నేతలకు జువ్వాడి కృష్ణారావు దిశా నిర్దేశం.

**క్రైమ్ మిర్రర్ (కోరుట్ల )జూన్ 26.:** తెలంగాణ రాష్ట్రంలో ఎస్ఐఆర్ ఓటరు పరిశీలన కార్యక్రమం ప్రారంభమై సందర్భంగా శుక్రవారం కోరుట్ల పట్టణ 13వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ ఆధ్వర్యంలో జరిగిన ఎస్ఐఆర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ బిఎల్ఓ లతో కలిసి వార్డు ప్రజలకు ఎస్ఐఆర్ ఫారాలను అందజేశారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఓటరు పరిశీలన కార్యక్రమం గురువారం ప్రారంభమైందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇట్టి విషయంపై కాంగ్రెస్ పార్టీ నేతలు బిఎల్ఎ లు పకడ్బందీగా వ్యవహరించాలని ఆదేశించారని కోరుట్ల నియోజకవర్గంలోని ఏ ఒక్క ఓటు కూడా అక్రమ తొలగింపుకు గురికాకూడదని దీనికి పార్టీ బూత్ లెవల్ ఇన్చార్జిలు ఇతర శ్రేణులు నాయకులు పూర్తి బాధ్యతాయుతంగా పని చేయాలని కోరారు ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తోపాటు మున్సిపల్ చైర్



పర్సన్ తిరుమల వసంత గంగాధర్ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి 143 బూత్ లెవెలు ఏజెంట్ ఒలేపు రాజేష్ అంగన్వాడీ టీచర్ తిరుమల హిమగిరి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విజయ ఆసుపత్రిని సందర్శించిన జువ్వాడినర్సింగరావు.

### ఆస్పత్రి వార్షికోత్సవ కరపత్ర ఆవిష్కరణ...

**క్రైమ్ మిర్రర్ కోరుట్ల జూన్ 26.:**

తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పోరేషన్ చైర్మన్ కోరు మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ కోరుట్ల పట్టణంలో గల విజయ హాస్పిటల్ 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలోకి అడుగెడుతున్న సందర్భంగా పురస్కరించుకొని కరపత్ర ఆవిష్కరణ చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ పాల్గొని కరపత్రాన్ని ఆవిష్కరించారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ విజయ ఆసుపత్రిలో గుండె మెదడు కిడ్నీ షుగర్ లివర్ థైరాయిడ్ వంటి రోగాలకు ఆధునిక పద్ధతిలో ప్రత్యేక వైద్య చికిత్సలు చేస్తున్నారని నార్మల్ డెలివరీలకు ప్రాధాన్యతనిస్తూ అవసరమైతే సుజీరన్ ఆపరేషన్లు నెలవారి సమస్యలకు చికిత్స గర్భసంచి ఆపరేషన్లు సంతాన సాఫల్య కేంద్రం టీవీ అల్ట్రా స్కానింగ్ మిషన్ పీటర్ డాక్టర్ ఎన్ ఎస్ టి తోపాటు ఏసీ ఆపరేషన్ థియేటర్ ఏఎంసీ ఐసీయూ క్యాజువాలిటీ సౌకర్యం కూడా కూడా కలదన్నారు అనంతరం విజయ ఆసుపత్రి ప్రముఖ వైద్యులు డాక్టర్ రేగొండ రాజేష్ తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కురుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లను శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ విజయ ఆసుపత్రి ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజేష్ రేగొండ డాక్టర్ రేగొండ ప్రియాంక రాజేష్ ఆసుపత్రి సిబ్బంది కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# వరి వద్దు -ఆరుతడి పంటలు ముద్దు

**వ్యవసాయ విస్తరణ అధికారి ముప్పిడీ అశోక్ కుమార్**

**ఆత్మకూరు(ఎం)జూన్26/క్రైమ్ మిర్రర్:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ముప్పిడీ అశోక్ కుమార్ రైతులకు వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా ఉండే పంటలు వేయాలని మండల రైతులకు సూచించారు. వారు మాట్లాడుతూ..ఎల్‌నినో ప్రభావం రైతులు అప్రమత్తంగా ఉండాలి.ప్రస్తుతం తెలంగాణలో ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం అసమానంగా కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో అధిక వర్షాలు, మరికొన్ని ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉండడమే కాక పొడి విరామాలు ఉండే అవకాశం ఉంది.కావున ఈ అసమాన వర్షపాతాలను దృష్టిలో ఉంచుకొని సాగులో స్వల్ప, మధ్యస్థ కాలిక రకాలను సాగు చేయడం వలన కరువు పరిస్థితుల నుండి కొంత వరకు రైతులు ఉపశమనం పొందే అవకాశం ఉంది.అలాగే సాగుకు అధిక వినియోగం అవసరం అయే హైబ్రిడ్ రకాల సాగుకంటే తక్కువ నీటి వినియోగం అవసరం అయ్యే సూటి రకాలు ఎంపిక చేసుకోవడం ఉత్తమం.వరి సాగుచేసే రైతులు ప్రస్తుత 50 శాతం వరి పంట విస్తీర్ణంలో ఆరుతడి పంటలైన కంది,పెసర,మినుములు,జొన్నలు,నువ్వులు,చిరుదాన్యాలు సాగు చేయడం మంచిది అందులో అంతర పంటలుగా కంది-పెసర, కంది-మినుములు సాగుచేస్తే రైతులు అధిక లాభాలు ఆర్జించవచ్చు.హైబ్రిడ్ రకాల కంటే సన్న వరి రకాలే మేలు: తప్పని పరిస్థితుల్లో రైతులు వరి సాగు చేసే రైతులు హైబ్రిడ్ రకాలకు బదులుగా సూటి రకాలు సాగు చేసుకోవాలి. సూటి రకాలలో స్వల్ప ఉ మధ్యకాలిక (120-135 రోజుల) వరి వంగడాలను ఎంపిక చేసుకోవాలి. వరి రైతులను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎంపిక చేసిన 8 వరి సన్నాలకు క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించింది. దీనివల్ల రైతులకు కనీస మద్దతు ధరతో పాటు అదనపు ఆదాయం లభించే అవకాశం ఉంది. కావున రైతులు సన్నాల సాగు చేయడం ఎంతో ముఖ్యం. సాగుకు అనువైన వరి సన్నరకాలు : సాగుకు అనుకూలమైన స్వల్పకాలిక మరియు అధిక దిగుబడినిచ్చే సన్న రకాలలో: ఆర్ఎన్ఆర్ - 15048 (తెలంగాణ సోనా), కెఎన్ఎం -1638(కూనారం వరి-2),జేజీఎల్ -1798 (జగిత్యాల సన్నాలు), డబ్ల్యూ జీఎల్ -962(వరంగల్ వరి-2) ప్రధానమైనవి. ఈ రకాలు తక్కువ వ్యవధిలో పంట పూర్తిచేసి నీటి వినియోగాన్ని తగ్గించడంలో కూడా సహాయపడతాయి. పంట మార్పిడి ఎందుకు అవసరం?వాతావరణ మార్పులు, నీటి కొరత మరియు సాగు వ్యయాలు పెరుగుతున్న నేపథ్యంలో రైతులు పూర్తిగా వరిపైనే ఆధారపడకుండా పంట మార్పిడి విధానాన్ని అనుసరించాలి. వరుసగా వరి సాగు చేయడం వల్ల భూసారం తగ్గడం, తెగుళ్ల ఉధృతి పెరగడం మరియు నీటి వినియోగం అధికమవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. కావున రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించి సాగులో అరుతడి పంటల సాగుకు మొగ్గు చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.కావున వరి విస్తీర్ణంలో కొంత భాగాన్ని పప్పుధాన్యాల పంట అయిన కందిని సాగుచేయడం మంచిదని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. కంది సాగు -- నీటి పొదుపుకు, ఆదాయ భద్రతకు మార్గం: పంట మార్పిడి కింద కంది పంట ఉత్తమ ప్రత్యామ్నాయంగా నిలుస్తోంది.

# మాదక ద్రవ్యాలు, మత్తు పదార్దాలకు యువత బానిసలు కావొద్దు మీ జీవితాలు నాశనం చేసుకోవద్దు... డాక్టర్. గోంగూర వెంకటేశ్వర్లు





**మానసిక ఒత్తిడి జయించినపుడే విజయం సాధ్యమవుతుంది డ్రగ్స్ బారిన పడితే జీవితం నాశనమవుతుంది డాక్టర్.కంభంపాటి నారాయణ రావు**

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా :** మేర యువ భారత్ సౌజన్యంతో తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ మరియు శ్రీరక్ష హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో ఈరోజు అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీ రక్షా హాస్పిటల్ అధినేత డాక్టర్. గోంగూర వెంకటేశ్వర్లు మరియు మానసిక వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.కంభంపాటి నారాయణరావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి శ్రీరక్షా హాస్పిటల్స్ అధినేత డాక్టర్.గోంగూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు బానిస కావడం వల్ల మానవత్వ విలువలు కనుమరుగవుతున్నాయని అందువల్లనే దేశంలో పెరుగుతున్న క్రైమ్ రేట్ కి యువత కారణం అవుతున్నారని తెలియజేశారు. సరదాగా ప్రారంభించిన ఒక చిన్న అలవాటు వారి యొక్క జీవితాన్నే నాశనం చేస్తుందని తెలియక ఎంతో మంది యువత ఈ డ్రగ్స్ మహమ్మారి బారిన పడుతున్నారని అన్నారు. ఈ రోజుల్లో పట్టణాలు నగరాలలోనే కాకుండా ఈ డ్రగ్స్ సంస్కృతి పల్లెలకు కూడా వ్యాపించిందని అందుకే భారత ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సైతం డ్రగ్స్ మహమ్మారి నుండి ప్రజలను కాపాడేందుకు ఎన్నో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని యువత పెద్ద ఎత్తున ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా చైతన్యవంతం కావడమే కాకుండా ఈ డ్రగ్స్ మహమ్మారి దేశమంతా వ్యాపించకుండా మొక్కదశలోనే తుంచి వేయవచ్చు అని తెలియజేశారు. కావున యువత సామాజిక చైతన్యం కలిగి మత్తు పదార్థాలకు బానిస కాకుండా వారి యొక్క జీవిత లక్ష్యాలను చేరుకోవడంలో ముందుండాలని తద్వార తల్లిదండ్రులకు మరియు దేశానికి మంచి పేరు తేవాలని సూచించారు. డాక్టర్.కంభంపాటి నారాయణరావు మాట్లాడుతూ డ్రగ్స్ కు బానిసలు కావడం వలన యువత తమ జీవితాన్ని కోల్పోవాల్సిన పరిస్థితి వస్తుందని తెలియజేశారు. యువత డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు ఆకర్షితులు అవ్వడం వలన దేశ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని తెలియజేశారు. మానసిక ఒత్తిడికి లోనై డ్రగ్స్ కి బానిస కావడం అంటే చావుకి దగ్గర అవ్వడమే అని హితవు పలికారు. ఏ రకంగా అయినా డ్రగ్స్ కి బానిసైన యువత వెంటనే డాక్టర్ని సంప్రదించినట్లయితే రిహబిలిటేషన్ సెంటర్ ల ద్వారా వారికి కొత్త జీవితాన్ని అందించవచ్చని తెలియజేశారు. ఈ సందర్భంగా మేరా యువభారత్ అకౌంట్ ఆఫీసర్ భానుచందర్ మాట్లాడుతూ యువత ఎక్కువగా జీవిత లక్ష్యాలపై దృష్టి సారించాలని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలి అంటే ఇలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఒత్తిడిని జయించాలంటే చాలా మార్గాలు ఉన్నాయని యోగ మరియు శారీరక వ్యాయామం మరియు మెడిటేషన్ వంటి చర్యల ద్వారా కూడా ఒత్తిడిని జయించవచ్చని కేవలం మత్తు పదార్థాలు తీసుకోవడం వల్లనే ఒత్తిడి తగ్గుతుంది అనే నెపంతో డ్రగ్స్ తీసుకోవడం ఒకసారి అలవాటైనట్లయితే తమ జీవితంతో పాటు కుటుంబాన్ని కూడా నాశనం చేస్తుందని తెలియజేశారు.అనంతరం అవగాహన ర్యాలీతో పాటు యువతకు డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞను చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చాట్ ఫౌండేషన్ చైర్మన్ బాబు, ఏడుకొండలు, తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోడిరెక్క ఉమాశంకర్ మరియు ట్రైనర్ అఖిల, విద్యార్థులు పాల్గొన్నారు







# తొర్రూర్ వలిగొండ నుండి ఉప్పల్ కి బస్సులు నడపాలని మేనేజర్ కి వినతిపత్రం అందజేత వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్, ఉపసర్పంచ్

**ఆత్మకూరు(ఎం),జూన్26/క్రైమ్ మిర్రర్:** తొర్రూర్ నుండి వయా వలిగొండ మీదుగా ఉప్పల్ కి రెండు బస్సులు నడపాలని లింగరాజుపల్లి స్టేజి వద్ద బస్సులు ఆపాలని తొర్రూర్ డిపో మేనేజర్ కి ఎన్నోల పద్మావతికి ఆత్మకూరు(ఎం)మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు లింగరాజుపల్లి గ్రామ సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి, ఉప సర్పంచ్ ఇంజమూరి బిక్షపతి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ స్పందించి బస్సులు నడిపేవిధంగా చేస్తామని హామీ ఇచ్చారు.



# సింగరేణిలో విధ్వంసాలకు బాల్క సుమన్ కుట్ర!

**డీసీసీ అధ్యక్షుడు రఘునాథరెడ్డి, పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్ ధ్వజం**

**టీవీలు, పేపర్ల హెడ్‌లైన్స్ కోసమే మాజీ ఎమ్మెల్యే ఆరాటమని ఎద్దేవా**

**కాంగ్రెస్ హయాంలోనే సంస్థకు రూ.16వేల కోట్ల నిధులు వచ్చాయని వెల్లడి**



**రామకృష్ణాపూర్, జూన్ 26 క్రైమ్ మిర్రర్ :** క్యాతపల్లి మున్సిపాలిటీతో పాటు చెన్నూర్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సింగరేణి ప్రాంతంలో విధ్వంసాలు సృష్టించేందుకు కుట్రలు పన్నుతున్నారని డీసీసీ అధ్యక్షుడు రఘునాథరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్ తీవ్రస్థాయిలో విమర్శించారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో క్యాతపల్లి మున్సిపల్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పిలుపునిస్తున్న నిరసనలకు ప్రజలు, రైతులు రాకపోవడంతో, కేవలం పార్టీ కేడర్‌ను రెచ్చగొట్టి దాడులకు ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు.

**తీవ్రవాద తరహా చర్యలు.. 26 రోజులు జైలుకు వెళ్లినా మార్పు లేదు!**

గత నెల రోజులుగా బొగ్గుగని కార్మిక సంఘం సమావేశాల ముసుగులో బాల్క సుమన్ తీవ్రవాదిలా మారుతూ సింగరేణి కుటుంబాలలో చిచ్చుపెడుతున్నారని రఘునాథరెడ్డి మండిపడ్డారు. మందమర్రిలోని సింగరేణి జీఎం ఆఫీస్‌ను, హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌ను తగలబెట్టాలని, రైలు రోకోల పేరుతో రైల్వే ట్రాకులను ధ్వంసం చేసి బొగ్గు రవాణాను అడ్డుకోవాలని స్వయంగా పిలుపునివ్వడం సంచలనంగా మారిందన్నారు. ఇందుకోసం డబ్బుల గురించి ఆలోచించవద్దని కార్యకర్తలకు ఆశ చూపడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. సింగరేణి భవన్‌ను ధ్వంసం చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడినందుకే సుమన్ 26 రోజుల పాటు జైలు శిక్ష అనుభవించాల్సి వచ్చిందని వోడ్నాల శ్రీనివాస్ గుర్తుచేశారు. జైలు నుంచి వచ్చినా బుద్ధి మార్చుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆధారాలు లేని వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.

**సింగరేణి సొమ్ము దోపిడీ.. కార్మికులకు వంచన**

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సింగరేణిని పూర్తిగా నాశనం చేశారని నాయకులు విమర్శించారు. నాడు సింగరేణికి సంబంధించిన వందలాది కోట్ల రూపాయల డీఎంఎఫ్ నిధులను కాళేశ్వరం ప్యాకేజీలకు, సిద్దిపేట, గజ్వేల్, హైదరాబాద్‌లోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌ల ప్రయోజనాలకు మళ్లించారని విమర్శించారు. గోదావరి ఇసుకను విచ్చలవిడిగా అమ్ముకుని ఇసుక మాఫియా ద్వారా కోట్లాది రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. కొత్త క్వార్టర్ల నిర్మాణం, ఓపెన్ కాస్ట్ గనుల నియంత్రణ, అంతర్గత పన్నుల మినహాయింపు వంటి విషయాల్లో కార్మికులను పూర్తిగా వంచించారని, 2015 నాటి ఎం ఎం ఆర్.డి చట్టం ప్రకారం కార్మికుల ప్రయోజనాలకు గండి కొట్టేలా గత ప్రభుత్వ పెద్దలే సంతకాలు చేశారని ఆధారాలతో సహా ఎండగట్టారు. నాడు కార్మికులను మభ్యపెట్టి ఓట్లు దండుకున్న బాల్క సుమన్‌కు ఇప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేల రాజీనామాలు కోరే అర్హత లేదని స్పష్టం చేశారు.

**కాంగ్రెస్ హయాంలోనే సంస్థ పురోగతి**

బీఆర్ఎస్ 10 ఏళ్ల అధికారంలో కేవలం రూ.2,000 కోట్లు చూపిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఈ రెండున్నర ఏళ్లలోనే రూ.16,000 కోట్ల నిధులను సంస్థ లోపలికి తీసుకువచ్చిందని రఘునాథ రెడ్డి తెలిపారు. సింగరేణి కార్మికుల పిల్లలను రౌడీలుగా, మిలిటెంట్లుగా మార్చాలని సుమన్ చూస్తుంటే స్థానిక శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో వారి చదువుకు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు.

**ఓటమిని గుర్తుంచుకోవాలి..**

ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి వారానికి ఐదు రోజులు నియోజకవర్గంలోనే ఉంటూ నిరంతరం ప్రజాసేవలో గడుపుతున్నారని, ఆయనకు వస్తున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేక, కేవలం టీవీల్లో, పేపర్లలో హెడ్‌లైన్స్‌గా నిలవడం కోసమే సుమన్ బాధ్యతారాహిత్య వ్యాఖ్యలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. 2023 ఎన్నికల్లో చెన్నూరు ప్రజలు 37,642 ఓట్ల భారీ మెజారిటీతో వివేక్ వెంకటస్వామిని గెలిపించి సుమన్‌కు ఏ విధంగా బుద్ధి చెప్పారో, ఆ ఓటమిని ఒకసారి గుర్తుచేసుకోవాలని హితవు పలికారు. మా నాయకుడిపై, వారి కుటుంబంపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ శ్రేణులు, నియోజకవర్గ ప్రజలు ఎంతమాత్రం ఉపేక్షించబోరని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ

# రైతులకు అండగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

**రేడియల్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోయే**

**రైతులు ఎవరు ఆందోళన చెందొద్దు...**

**భూములు కోల్పోయే రైతులతో త్వరలో కమిటీ వేస్తాం....**




**క్రైమ్ మిర్రర్ :కొందుర్గు :** రేడియల్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోయే రైతుల సమస్యలను షాద్ నగర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన రైతులు షాద్నగర్ నియోజకవర్గంలో కొందుర్గు మండలంలోని చుక్క మెట్టు, ముట్ పూర్, ఉమ్మెంతాల, లాలాపేట, లచ్చంపేట, తుమ్మలపల్లి, మీదుగా రేడియల్ రోడ్డు కోసం సర్వే నిర్వహించి రేడియం రోడ్డులో ప్రభుత్వం సేకరించే భూముల సర్వే నెంబర్లను కూడా ప్రకటించడం తో పాటు అధికారులు కూడా పలు పర్యాయాలు రైతులతో సమావేశాలు నిర్వహించారు, ఈ సందర్భంగా రేడియల్ రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులు ఆందోళన చెందుతున్నారు చుక్క మెట్టు ముట్పుపూర్ గ్రామ రైతుల భూములు పెద్ద మొత్తంలో కోల్పోతున్న ఆందోళనతో ఈరోజు ఆయా గ్రామాల ప్రజలు రైతులు స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ దృష్టికి సమస్యను తీసుకొని వెళ్లగా ఈ సమస్యను నేను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకొని వెళుతున్నానని అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి కూడా ఇట్టి సమస్యను తీసుకుని వెళ్లి రైతులకు మెరుగైన ప్యాకేజీ ఇప్పించే విధంగా కృషి చేస్తానని తెలిపారు, అభివృద్ధి కి అందరూ సహకరించాలని అలాగే అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్న భూములు కోల్పోయే రైతులకు తన వంతుగా పూర్తి సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ఎవరికి అన్యాయం జరగదని ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు అలాగే భూములు కోల్పోయే రైతుల పక్షాన వారి సమస్యలను ప్రభుత్వానికి తెలిపే విధంగా త్వరలో ఒక కమిటీని కూడా రైతులతో ఏర్పాటు చేస్తానని వారి ద్వారా సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి అలాగే ప్రభుత్వ పెద్దలకి అధికారులకు కూడా తెలియపరచి నేను కూడా రైతుల పక్షాన ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తానని తెలిపారు ఎమ్మెల్యే ని కలిసిన వారిలో మండల నాయకులు రైతులు గలరు.



## పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు...

**దేవరకొండ టౌన్ జూన్ 26 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలఆవరణ లో మున్సిపల్ చైర్ పర్సన్ జన్మదినాన్ని పురస్కరించుకుని, మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పచ్చదనాన్ని పెంపొందించడం మరియు పర్యావరణ సమతుల్యతను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజు,మున్సిపల్ కమిషనర్,పర్యావరణ పరిరక్షణ అధికారి: శత్రు నాయక్,వార్డు కౌన్సిలర్లు, స్థానిక మహిళలు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక మొహర్రం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** జిహెచ్ఎంసి 60వ డివిజన్ మీర్ పేట్ దాసరి నారాయణరావు కాలనీ మరియు కమల నెహ్రూ నగర్ కాలనీలో మహనీయుల విగ్రహాల వద్ద ఉన్నటువంటి మొహర్రం పీర్ల పండుగ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమానికి దాతగా నిలిచిన మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని గత 40 సంవత్సరాలుగా ఈ మొహర్రం పండుగను మతాలకు అతీతంగా నిర్వహిస్తున్నామని త్యాగానికి ప్రత్యేకంగా భిన్నత్వంలో ఏకత్వంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని నిర్వాహకులు వంగూరు మల్లయ్య యాదవ్, ఐతరాజు యాదయ్య, బొమ్మ కంటి దానం ముదిరాజ్, ఐతరాజు వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ పీర్లను పెట్టుకోవడానికి గత ఆరు సంవత్సరాల క్రితం స్థలాన్ని కేటాయించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ మాదారి సురేఖ రమేష్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ అబ్బనమోని గోపి యాదవ్, ఉద్యమకారుడు ఉట్కూరి నవీన్ మాజీ టెంపుల్ డైరెక్టర్ సుర్విలత శేఖర్ గౌడ్, దాసరి ఎల్లయ్య, భీమరాజు బిక్షపతి, పుప్పాల రామకృష్ణ, వంగూరి మహేష్ యాదవ్, వంగూరి శ్రీశైలం యాదవ్, బొక్కతట్ల కృష్ణ యాదవ్, భూతరాజు చందు శివకృష్ణ ముదిరాజ్ గణేష్ ముదిరాజ్, సదువుల కూమార్ పాల్గొన్నారు.



# మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి వుంది : బోయపల్లి రాఘువేందర్ రెడ్డి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) : జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్ నాదర్గుల్ డివిజన్ పరిధిలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా అల్మాస్‌గూడలోని వినాయక హిల్స్ కాలనీలో డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ- విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి పాల్గొని మహిళలకు అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, అర్హులైన ప్రతి మహిళకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డన్నారం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, ఎదుళ్ల ప్రతాప్ రెడ్డి, దిండు



శ్రీనివాస్ గౌడ్, బాలాపూర్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవికాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యూసుఫ్ రెడ్డి, అనిల్, నరసింహ, తదితర నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో....

-జులై 5న చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో...

-మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి

చౌటుప్పల్, జూన్ 26, క్రైమ్ మిర్రర్ : వచ్చేనెల జూలై 5 వ తేదీ ఆదివారం కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండలం వ్యాప్తంగా అన్ని గ్రామాలలో నివసించే ప్రజలకు కోమరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరంను చౌటుప్పల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఉదయం 9 గంటల నుండి కంటి వైద్య నిపుణులచే ఉచిత పరీక్షలు నిర్వహించబడుతుందని మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కంటి వైద్య శిబిరానికి వచ్చే 50 సంవత్సరాల వయసు పైబడిన వారు విధిగా ఆధార్ కార్డుతో పాటు,వారి ఫోన్ నెంబర్,గతంలో వారు వాడుతున్న మందుల చిట్టి లను కూడా వెంట తీసుకువచ్చి కంటి వైద్య నిపుణులకు చూయించి వైద్య సహాయం పొందాలని ఇట్టి అవకాశాన్ని మున్సిపాలిటీ, మండల



ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అలాగే కంటి శుక్లాల ఆపరేషన్ అవసరం ఉన్న వారిని వెంటనే హైదరాబాద్ తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి తీసుకొస్తారని తెలిపారు.

# ఎస్సై సాంబమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన సూరారం కాంగ్రెస్ నేతలు

- శాంతిభద్రతల పరిరక్షణపై చర్చించిన కాంగ్రెస్ నాయకులు

క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సాంబమూర్తిని సూరారం ప్రాంత కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మడక ప్రతాప్, నాగుల అశోక్, శ్రీనివాస్, కాళేశ్వరం మాజీ దేవస్థాన డైరెక్టర్ గుడాల శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహేష్ తదితరులు ఎస్సై సాంబమూర్తికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మహాదేవపూర్ మండలంలోని శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ కావడం, గ్రామీణ ప్రాంతాల్లో నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కోరారు. దీనికి స్పందించిన ఎస్సై సాంబమూర్తి ప్రజల సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. చట్ట విరుద్ధ కార్యకలాపాల నియంత్రణతో పాటు ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గ్యాస్ కొరత ముగిసింది..

హోటళ్లలో ఆహార ధరలు వెంటనే తగ్గించాలి: మెట్టు శ్రీధర్



సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 26: వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ల సరఫరాపై కేంద్ర ప్రభుత్వం విధించిన పరిమితులను తొలగించిన నేపథ్యంలో, గతంలో గ్యాస్ కొరతను కారణంగా చూపి పెంచిన ఆహార ధరలను హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు వెంటనే తగ్గించాలని నవభారత్ నిర్మాణ్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ డిమాండ్ చేశారు. గ్యాస్ సిలిండర్ల కొరత, అధిక ధరల కారణంగా వినియోగదారులపై అదనపు భారం మోపుతూ టిఫిన్లు, భోజనాలు తదితర ఆహార పదార్థాల ధరలను పెంచిన హోటల్ యాజమాన్యాలు, ప్రస్తుతం పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకున్నప్పటికీ అదే అధిక ధరలను కొనసాగించడం సమంజసం కాదని ఆయన అన్నారు. ప్రజల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని హోటల్ యాజమాన్యాలు సామాజిక బాధ్యతతో వ్యవహరించి ఆహార ధరలను తగ్గించాలని కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు హోటళ్లు, రెస్టారెంట్లలో వసూలు చేస్తున్న ధరలపై పర్యవేక్షణ చేపట్టి, ప్రజలకు న్యాయమైన ధరలకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# త్యాగానికి ప్రతీక మొహర్రం

కొందుర్గ్ మండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్



క్రైమ్ మిర్రర్ : కొందుర్గు : కొందుర్గ్ మండల కేంద్రంలో మొహర్రం వేడుకలో ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలో పాల్గొన్న కొందుర్గ్ మండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ మాట్లాడుతూ ?ధర్మం, సత్యం, త్యాగానికి ప్రతీకగా మొహర్రం నిలుస్తుందనిఅన్నారు త్యాగాలను స్మరించుకుంటూ ముస్లిం సహోదరులు మొహర్రంను జరుపుకుంటారని అన్నారు.? పీర్ల పండుగ పేరుతో ప్రజలు సహోదర భావంతో, కులమతాలకు అతీతంగా పాల్గొంటునరని .?ఉత్సాహం, విషాదం కలగలిపి దూలాలాడుతూ, నిప్పుల గుండం మీద నడుస్తూ, మత సామరస్యాన్ని చాటుతూ పల్లె నుండి పట్నం దాకా సాగే పీరీల వేడుక, గంగా జమున సంస్కృతికి అద్దం పడుతుందని రాజేష్ పటేల్ అన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ ప్రభాకర్ గోపాల్, నర్సింలు, రాజు, ఇబ్రహీం , ఖాజా, సాయి,పాషా,ముబీన్ కానిస్టేబుల్ నాయక్, శ్రీధర్ రెడ్డి, మరియు గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



# హైదరాబాద్లో "నిరామయ తరంగ్" మాదకద్రవ్యాల నిరోధక విభాగం ఓరియంటేషన్ మరియు బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహణ






**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** ఐఎఫ్హైచ్ఈ హైదరాబాద్లో "నిరామయ తరంగ్ మాదకద్రవ్యాల నిరోధక విభాగం యొక్క ఓరియంటేషన్ మరియు బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. విద్యార్థుల్లో మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన పెంపొందించడం, వ్యసనాలకు దూరంగా ఉండే ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన క్యాంపస్ వాతావరణాన్ని నిర్మించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. కార్యక్రమం ప్రారంభంలో "నిరామయ తరంగ్" యొక్క ప్రాముఖ్యతను వివరించారు. "పవిత్రత యొక్క అల -- స్వేచ్ఛతో కూడిన జీవితం" అనే భావనతో రూపొందిన ఈ వేదిక, మాదకద్రవ్యాల నిర్మూలనకు అవగాహన, సామాజిక బాధ్యత, సామూహిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే ఉద్యమంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ అతిథులుగా ఐఎఫ్హైచ్ఈ హైదరాబాద్ ఉపకులపతి ప్రొఫెసర్ టి. కోటి రెడ్డి, ఫ్యూచర్ సిటీ పరిధిలోని మోకిలా పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు స్టేషన్ హౌస్ ఆఫీసర్ శ్రీ ఎస్. శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీ సురేష్ గౌడ్, పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీమతి పద్మ, ఐబీఎస్ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్. వేణుగోపాల్ రావు, ఐఎఫ్హైచ్ఈ హైదరాబాద్ సంయుక్త రిజిస్ట్రార్ శ్రీ వి. మధుసూదన్ రావు, ఐబీఎస్ హైదరాబాద్ విద్యార్థి కార్యకలాపాల సమన్వయకర్త ప్రొఫెసర్ మాధవి గరికపర్తి మరియు ఐఎఫ్హైచ్ఈ అదనపు రిజిస్ట్రార్ శ్రీ సమద్ నూరుస్ పాల్గొని కార్యక్రమాన్ని తమ సాన్నిధ్యంతో గౌరవించారు. సభను ఉద్దేశించి మాట్లాడిన శ్రీ ఎస్. శ్రీనివాస్ రెడ్డి మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తులు, కుటుంబాలు, సమాజం ఎదుర్కొనే తీవ్ర పరిణామాలను వివరించారు. యువత సరైన నిర్ణయాలు తీసుకోవడం, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడం, సమాజాన్ని వ్యసనరహితంగా తీర్చిదిద్దడంలో చురుకైన పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. యువతే సమాజంలో సానుకూల మార్పుకు మార్గదర్శకులుగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రముఖులు "నిరామయ తరంగ్" ప్రారంభాన్ని అభినందిస్తూ, మాదకద్రవ్యాల నిర్మూలనలో అవగాహన, నివారణ చర్యలు, విద్యార్థుల చురుకైన భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి బాధ్యత, నిజాయితీ, క్రమశిక్షణ, మానవతా విలువలను పాటిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా బాధ్యతల స్వీకరణ నిర్వహించబడింది. ఇందులో కొత్తగా నియమితులైన "నిరామయ తరంగ్" కార్యవర్గ సభ్యులకు అధికారికంగా బాధ్యతలు అప్పగించారు. అనంతరం వారు మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుబడి పనిచేస్తామని, విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తూ ఆరోగ్యకరమైన, సురక్షితమైన క్యాంపస్ వాతావరణాన్ని నెలకొల్పేందుకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన దినోత్సవం సందర్భంగా ఐబీఎస్ హైదరాబాద్కు చెందిన ఎక్స్ప్రెషన్జ్ థియేటర్ సొసైటీ ప్రత్యేక నాటికను ప్రదర్శించింది. ఈ నాటిక నిర్వహణకు ఇన్ఫినిటీ స్టూడియోస్ క్లబ్ మరియు సమావేశ్ క్లబ్ సహకారం అందించాయి. కార్యక్రమం మొత్తాన్ని నజారియా క్లబ్ డిజిటల్ రూపంలో చిత్రీకరించి నమోదు చేసింది.

**కొత్తగా నియమితులైన సభ్యులు:**

వినీత గారిమెళ్ల, సిరిషా నూటి, యజ్ఞేశ్ కులకర్ణి, నమ్రత శర్మ, శరణ్య వేమూరి, సాయి కృష్ణ గోపాల్, భువన్ శెట్టి, అభిజ్ఞ కరంపూడి, షేక్ సల్మీన్ సుల్తానా, ఎల్లాప్రగడ శ్రీకీర్తి, అనూషా రాజ్, కాకి రోహిత్, గీతిక శ్రీరాందాస్, ఇషితా సక్లానీ, హేష్రిత పెనుమెత్స, శాంభవి శ్రేయ.

**ఆపరేషన్స్ కమిటీ సభ్యులు:**

చందన్ గౌడ్, రాజేష్ నల్లమోతు, సత్యనారాయణ.

కార్యక్రమం ముగింపులో కృతజ్ఞతా ప్రసంగం నిర్వహించి, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ముఖ్య అతిథులు, అధ్యాపకులు, విద్యార్థులు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# రోడ్డును విస్తరించాలని నిరసన


**శంషాబాద్ రూరల్, జూన్ 26 :** శంషాబాద్ నుంచి నర్కూడ వరకు రోడ్డును విస్తరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నర్కూడ గ్రామస్తులు, నాయకులు ధర్నాకు దిగారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ నిర్లక్ష్యంతోనే రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోయాయని ఆరోపించారు. పనులు చేయలేని ఎమ్మెల్యే వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాగా, ధర్నా చేస్తున్న వారిని పోలీసులు అరెస్టు చేశారు. నిరసన తెలిపిన వారిలో మాజీ జడ్పీటీసీ సతీశ్, కుమార్యాదవ్, మహేశ్యాదవ్, కృష్ణయాదవ్, కృష్ణ, నాగేశ్, మహేశ్గౌడ్, శ్రీకాంత్గౌడ్, బాబు ఉన్నారు.





**మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని బాలాపూర్ లో రెండవ రోజు బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)**

# ఆటోలో వెళ్లిన వ్యక్తి అదృశ్యం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** ఇంటి నుండి ఆటోలో వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం టీచర్స్ కాలనీలో నివాసం ఉండే కొర్ర కార్తీక్ ఈనెల 8న ఉదయం ఇంటి నుండి ఆటోలో బయటికి వెళ్లిన ఇతను తిరిగి ఇంటికి చేరకపోవడం మరియు ఫోన్ కూడా స్విచాఫ్ రావడంతో ఇతని భార్య కొర్ర రాజేశ్వరి తెలిసిన వారి వద్ద, చుట్టుపక్కల వెతికిన ఆచూకీ లభించకపోవడంతో మీర్పేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి, గతంలో కూడా ఇతను పలుమార్లు ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి కొన్ని రోజులకు వచ్చేవాడని తెలపడం జరిగిందని, కొర్ర కార్తీక్ గురించి ఆచూకీ తెలిసినవారు మీర్పేట్ పోలీస్ స్టేషన్కు సంప్రదించాలని ఇన్స్పెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ద్విచక్రవాహనాలు ఢీ.. ఇద్దరి మృతి



శేరిలింగంపల్లి, జూన్ 26: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పటాన్చెరు మండలం ఇంద్రేశం గ్రామానికి చెందిన కేతావత్ విఠల్ (38), అదే ప్రాంతానికి చెందిన బానోత్ శ్రీకాంత్ (17) ఇద్దరూ కలిసి శుక్రవారం స్కూటీపై హఫీజ్పేట నుంచి గచ్చిబౌలి వైపు కొండాపూర్ ఫ్లై ఓవర్ మీదుగా వెళ్తున్నారు. అదే సమయంలో ఎస్ఎల్ఎన్టీ మాల్ వద్ద బైక్పై ఎదురుగా వచ్చిన వినోద్ అనే వ్యక్తి వీరి వాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో విఠల్, శ్రీకాంత్ తీవ్రంగా గాయపడి..మృత్యువాతపడ్డారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# యాదగిరిగుట్ట ఈవో పదవీ కాలం పొడిగింపు

యాదగిరిగుట్ట, జూన్ 26: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థాన కార్యనిర్వహణ అధికారి భవానీశంకర్ పదవీ కాలాన్ని పొడిగిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 30న ఆయన పదవీ విరమణ పొందుతుండటంతో ఆయన పదవీకాలంలో మరోఏడాది వరకు పొడిగించిన్నట్లు వెల్లడించారు. 2027 జూన్ 30 వరకు ఆయన దేవస్థాన ఈవోగా కొనసాగుతారని స్పష్టం చేశారు. పదవీ విరమణ పొందే వరకు పొందిన వేతనంలో పింఛన్ మినహాయించగా మిగిలిన మొత్తం ఆధారంగా వేతనాన్ని నిర్ణయించిన్నట్లు చెప్పారు. గతంలో గవర్నర్కు జాయింట్ సెక్రెటరీగా పని చేసిన భవానీశంకర్ను దేవస్థాన ఈవోగా నియమిస్తూ ఈ ఏడాది జనవరి 17న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేయగా అదే నెల 29న పదవీ బాధ్యతలు స్వీకరించారు. తాజాగా మరోసారి ఆయన ఈవో పదవిని పొడిగించారు.